# ఇది వర్ధని కథ ★

రచన : శ్రీ సూర్యదేవర కృష్ణప్రసాద్.

"ఉగాది కథల పోటీలో పాల్గొన వలసినదిగా రచయితలను కోరుచున్నాము" అన్న పత్రిక ప్రకటన చూచిన దగ్గర నుంచి రవికుమార్ తనుకూడ ఏదో ఒక కథ వ్రాసి పంపుదామని ఆలోచన వచ్చింది. అలా ఆలోచించు చుండగా తన ఫ్రెండ్ గోపీనాథ్ సిస్టర్ వర్ధని గుర్తుకు వచ్చింది.

తన స్నేహితుడు జాన్ వెస్లీతో రవి ఒకరోజు గరల్ స్టూడెంట్సు వారి ఆలోచనలు వారి మనస్తత్వాలు ఇలా ఉంటాయి అని ఒకరి అభిప్రాయం వేరొకరికి చెప్పుకొనుచుండగా; జాన్ వెస్లీ "నాకు మంచి గరల్ ఫ్రెండ్ ఉంది. ఆమె మనస్తత్వం ఇలా ఉంటుంది..." అని పూర్తిగా వివరించాడు.

"చాలా విచిత్రంగా ఉంది. ఆ అమ్మాయి పేరేమిటి?" రవి.

"వర్ధని"

"వర్ధనా! ఆ పేరు ఎక్కడో విన్నట్టుంది".

జాన్ వెస్లీ : "ఆ అమ్మాయి మా కాలేజిలో బి. యస్సీ. చదువుతోంది. వాళ్ళ యిల్లు ఆస్పత్రి ప్రక్కనే" అని రవికి చెప్పాడు.

రవి : "సారీ మిస్టర్ వెస్లీ, ఆ అమ్మాయి మా ఫ్రెండ్ గోపీనాథ్ సిస్టర్".

అలా ఆ సంభాషణ ముగిసింది.

ఆ సంభాషణ జరిగిన మరుసటి రోజునే ఆ పత్రికలో ప్రకటన చూడటము జరిగింది. వర్ధని మనస్తత్వాన్ని ప్లాట్ గా తీసుకొని ఈ కథ వ్రాయాలనిపించింది.

వర్ధని చదివేది కో ఎడ్యుకేషన్ కాలేజిలో. బాయ్ ఫ్రెండ్స్ అంటూ తను చాలా కల్చర్ గా మూవ్ అయ్యేది.

వర్ధనికి ముఖ్యముగా రామశర్మ, జాన్ వెస్లీ, కిరణ్ కుమార్ బాయ్ ఫ్రెండ్స్.

"వర్ధనిని ప్రేమించి, పెళ్ళి చేసుకోవాలి, వర్ధని లేని జీవితం వ్యర్థం, ఈ విషయం ఆమెకెలా చెప్పాలి?" అని సతమత మవుతుంటాడు రామశర్మ.

"వర్ధని చాలా బ్రిలియంట్ ఆమె మనసు ఎంతో మంచిది. అలాంటి స్నేహితురాలు దొరకడం నిజంగా అదృష్టం." ఈ విధంగా ఆలోచించే మనస్తత్వం జాన్ వెస్లీది.

ఇక కిరణ్ కుమార్ మాత్రం "వర్ధనితో సంబంధాలు పెట్టుకోవాలి. ఎలాగైనా సరే!" అని ఆలోచించే రకం, తోటి స్నేహితులతో "నా-కూ వర్ధనికి డీలింగ్స్ ఉన్నాయి" అని చెపుతుంటాడు. ఇలాంటి లోఫర్ లు లోకంలో చాలా మంది ఉన్నారు.

అలా ఉంటాయి వర్ధని బాయ్ ఫ్రెండ్స్ ఆలోచనలు.

వర్ధని మాత్రం వారిని స్నేహితులుగానే చూస్తుంది, అభిమానిస్తుంది గాని, వేరే ఆలోచనలు లేని అమాయకురాలు.

"చదువు పూర్తికావాలి. జాబ్ చేయాలి, నన్ను అర్థం చేసుకుని నాకు స్వతంత్రం ఇచ్చే భర్త కావాలి." అంతేకాని ప్రేమ గీమ అంటే మహాచిరాకు వర్ధనికి. బాయ్ ఫ్రెండ్స్ ఏమిటి, గరల్ ఫ్రెండ్స్ ఏమిటి. అంతా ఒకటే అని భావిస్తుందామె.

ఆరోజు కాలేజి యానివర్సరీ డే. చక్కగా అలంకరించ బడిన స్టేజిమీద వర్ధని "ఓ వసంత యామినీ..." పాట ఎంతో చక్కగా పాడింది. ఆ పాటను మెచ్చుకోకుండా ఎవరూ ఉండలేరు. ఆమె పాటకు మంచి బహుమతి కూడా వచ్చింది.

రామశర్మ వర్ధని దగ్గరకు వచ్చి "కంగ్రాట్యులేషన్స్ మిస్ వర్ధని. చాలా బాగా పాడావు" అన్నాడు.

వర్ధని : "థాంక్స్ ఫర్ ది కామెంట్" అంది ముక్తసరిగా.

ఇంతలో కిరణ్ కుమార్ వచ్చి వర్ధని చేయి పట్టుకొని "బాగా పాడావు డియర్" అన్నాడు.

వర్ధనికి ఆ చొరవ, ఆ సంభోధన చాలా కోపం తెచ్చాయి. వర్ధనికే కాదు, ఎలాంటి వారికైనా కోపం రావడం సహజం ఆ సిట్యుయేషన్ లో. వర్ధని ఆ కోపాన్ని దిగమింగుకుని జీవంలేని చిరునవ్వు నవ్వింది. అలాంటి బాధావేశంలో కూడా అలా నవ్వగలిగే స్త్రీలు

వేరేవారు ఉండరేమో! ఇది ఒక్క వర్ధనికే చెందింది.

వర్ధనికి కిరణ్ చొరవతో ముభావంగా ఉన్న సమయమున జాన్ వెస్లీ తనవైపు రావడం చూచింది. అతని రాకతో కొంత ఉపశాంతి పొంది, తిరిగి హుషారును తెచ్చుకొని చిరునవ్వుతో ఎదురు వెళ్ళింది.

జాన్ వెస్లీ ఎంతో ఆనందముగా "వర్ధనీ! నీవు యింత బాగా పాడగలవని నేను ఊహించ లేదు. నీ స్నేహం, నాకు చెప్పలేని అనుభూతి".

"సేమ్ టు యూ. నీకూ నాకు తేడా ఏముంది. నేను పాడగలను, నీవు ఆర్ట్ వేయగలవు," అంది వర్ధని.

"నీతో ఇదే వచ్చింది. మరలా ఎదురుప్రశ్న వేస్తావు. నీకు బహుమతి వచ్చిన సందర్భంగా నాకు పార్టీ కావాలి".

వర్ధని "దానిదేముంది, పద కాంటీన్‌కు పోదాం".

అలా ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూ కాంటీన్ వైపు నడిచారు. కిరణ్ చొరవకు కలిగిన కోపం వెస్లీ రాకతో తీరింది.

ఆ మరుసటి రోజు మామూలుగా కాలేజి టైముకు బయలు దేరింది వర్ధని. అదే సమయంలో వర్ధనికోసం దారిలో కాపువేసాడు కిరణ్, ఇంతలో వర్ధని అటు రానే వచ్చింది.

కిరణ్ వర్ధని వద్దకు వెళ్ళి "మైడియర్ వర్ధనీ! నీవు చాలా బాగుంటావు. నువ్వంటే నాకెంతో యిష్టం సాయంత్రం కారు తీసుకువస్తాను. రెడీగా ఉండు వస్తాను" అన్నాడు.

వర్ధని ముఖం నిప్పులు చెరుగు తోంది. "వాట్ డూయు మీన్ మిస్టర్ కిరణ్! నేను నీవు తాళి కట్టిన దానినా? లేక నీ ప్రియురాలినా? నీతో ఇన్నాళ్ళు స్నేహం చేసినందుకు సిగ్గు పడుతున్నాను. నీవు యింత నీచముగా మాట్లాడగలవని, నీలో ఇంత నీచత్వము దాగి వున్నదని గ్రహించ లేక పోయాను. సో గుడ్ బై టు యువర్ ఫ్రెండ్ షిప్" చాలా ఆవేశంతో చెప్పుకు పోయింది వర్ధని.

కిరణ్ "నీవు నానుండి తప్పించుకోలేవు. ఎప్పటికైనా నిన్నేం చేస్తానో చూడు" అన్నాడు.

"యూ బ్లడీ యిడియట్, నీకు చేతనయింది చేసుకో పో!" అరిచింది వర్ధనీ! విపరీతమైన కోపంతో.

వర్ధని కాలేజి చేరుకుంది. ఆరోజు క్లాసులకు వెళ్ళబుద్ధి కాలేదు, లైబ్రరీలో కూర్చుని ఆరోజు కిరణ్‌తో జరిగిన ఘర్షణను గురించి ఆలోచిస్తోంది. కిరణ్ అలాంటి పశువని తను ఊహించలేదు.

ఇంతలో రామశర్మ అటుగా వచ్చి "వర్ధనీ! ఏమిటలా కూర్చున్నావు? క్లాసులు లేవా?" అనేవరకూ ఈ లోకంలోనికి రాలేదు వర్ధని.

వర్ధని "మీరా! ఏమీలేదు. కాస్త తలనొప్పిగా ఉంటే ఇక్కడ కూర్చున్నాను".

రామశర్మ "తలనొప్పా! టాబ్‌లెట్ తెస్తానుండు" అని లేవబోతే ఫర్వాలేదు తగ్గిపోయిందని వారించింది అతనిని.

కాసేపు యిరువురు మౌనంగా కూర్చున్నారు.

రామశర్మ వర్ధనికి ఏదో చెప్పాలని తటపటాయిస్తున్నాడు. ఎలా మొదలు పెట్టాలో అతనకి అర్థంగావటం లేదు. చివరికి ఎలాగో "ఇఫ్ యూ డోంట్ మైండ్ మిస్ వర్ధనీ! నేను ఎంత కాలం నుంచో మిమ్మల్ని ఒకటి అడగాలనుకుంటున్నాను" అనగలిగాడు.

వర్ధని "నాతోనా! అడగండి. నాకు చాతనయినంత వరకు చెబుతాను" అంది.

"ఐ లైక్ యూ వర్ధనీ! నిన్ను నేను ప్రేమిస్తున్నాను. నీకూ యిష్టముంటే నిన్ను వివాహము చేసుకుంటాను. డోంట్ థింక్ అదర్ వైజ్. నీకు యిష్టం లేక పోతేమాత్రం స్నేహితులుగానే మిగిలి పోదాము" అన్నాడు రామశర్మ.

"అలా అనుకోవటాలు ఇలా అనుకోవటాలు ఎందుకు? నాసంగతి పూర్తిగా తెలుసు కదా! నాకు బాయ్ ఫ్రెండ్స్ ఉన్నారు. నా తత్వం ఇన్నాళ్ళ మన పరిచయంలో తెలిసే ఉంటుంది. ప్రేమ గీమ అంటే నాకేమంత గిట్టవు. మీకు ఆ ఉద్దేశ్యము ఉంటే మా అమ్మా నాన్నలతో మాట్లాడండి. వారు అనుమతిస్తే నాకేమీ అభ్యంతరం లేదు. కానీ మన ఎగ్జామినేషన్స్ అయిపోయే వరకు ఈ ప్రస్తావన తేవద్దని మనవి".

రామశర్మ "అలాగే! నీ కోసం నీవు చెప్పినట్లే

చేస్తాను" అంటూ వెళ్ళిపోయాడు క్లాసుల వైపుకు.

ఆదే సమయంలో కిరణ్‌కుమార్ చాటున ఉండి వారిరువురి సంభాషణ పూర్తిగా విని "వర్ధిని నాకు లొంగకపోవడానికి ఆ రామశర్మగాడే కారణం. ఎలాగైనా వాడికి బుద్ధి చెప్పాలి" అనుకున్నాడు.

జాన్‌వెస్లీకి వర్ధిని జరిగిన సంఘటనలను ఎంతో ఆప్తుడికి చెప్పుకున్నట్లు చెప్పుకుంది.

జాన్‌వెస్లీ ఏమి చేయగలడు! "నీవు బాగా చదువు. ఇలాంటి విషయాలు ఏవీ మనసులో పెట్టుకోకు. ఏమి జరుగుతుందో వేచి చూద్దాం" అని మాత్రం అనగలిగాడు.

ఇలా కొంత కాలం జరిగింది. కిరణ్‌కుమార్ వర్ధిని కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు. వెస్లీ ఎప్పటికప్పుడు వర్ధినికి సలహాలు యిస్తూనే ఉన్నాడు.

ఒక రోజు కిరణ్‌కుమార్ తన కోపాన్ని రామశర్మ మీద చూపించాడు. రామశర్మ మీదికి కొందరు కుర్రాళ్ళను పంపి కొట్టించాడు.

ఆ దెబ్బతో రామశర్మ వర్ధినే తననిలా చేయించిందని అపోహపడ్డాడు. వర్ధినితో "నీవు నాకు చాలా బాగా బుద్ధి చెప్పినావు. నీ స్నేహానికి గుడ్ బై!" అంటూ వెళ్ళిపోయాడు. వర్ధినికి అసలు విషయం తెలియదు. రామశర్మ ఎందుకలా అన్నాడో తెలుసుకో లేక పోయింది. వర్ధిని అలాంటి సంఘటనలతో విసుగెత్తి, మనశ్శాంతి కోసం రాజమండ్రిలో వున్న వాళ్ళ బాబాయి వాళ్ళ యింటికి వెళ్ళిపోయింది.

ఆ తరువాత వర్ధిని వెస్లీకి ఇలా ఒక లెటర్ వ్రాసింది.

మై డియర్ వెస్లీ—

నీతో చెప్పకుండా వెళ్ళిపోయినందుకు ఐ యామ్ రియల్లీ సారీ! నీకు అప్పుడు జరిగిన సంఘటన లన్నీ చెప్పాను. నాకు స్నేహితునిగా మిగిలింది నీవే. జరిగిన సంఘటనలను తలుచుకుంటే నాకు యీలోకాన్ని వదిలి పెట్టాలనిపిస్తుంది. ఎక్కడైనా పారి పోవాలనిపిస్తుంది. ఎవరి దగ్గరైనా ఉండి పోదామనిపించుతుంది, ఇలాంటి ఆలోచనలతో పిచ్చెక్కుతుందేమో భయంగా ఉంది. నా సంగతి ఎందుకులే! నీవేం చేస్తున్నావు? ఇక్కడ నేను కొంతకాలం ఉండాలనుకుంటున్నాను. వెంటనే లెటర్ వ్రాయి. ఇంతే సంగతులు

ఇట్లు
నీ స్నేహం సదా కాంక్షించే
వర్ధిని.

ఇలా వర్ధిని అప్పుడప్పుడు జాన్ వెస్లీకి లెటర్స్ వ్రాస్తూ కొంతకాలం గడిపింది. కాని వెస్లీ కూడా వర్ధినికి సలహాలు ఇస్తూ, వర్ధిని ఆలోచనలను ఖండిం




మీకు తెలుసా? మీరు ధరించియున్నది.

IS No: 4964

సి. టెక్స్ ISI

బనియన్లని!

తెలిచో, నేడే "సి. టెక్స్" బనియన్లను
కొని ధరించండి.

అవి:- చక్కని అల్లిక - సరైన కొలత,
దీర్ఘకాల మనిక, ధరించితె హాయి నిచ్చును.

: తయారించువారు :

Grams: CEETEX Phone: 21290
CHOWDAMBIKAI KNITTING CO.,
KAMARAJ ROAD :: TIRUPUR-638 604

చుతూ, ధైర్యం చెబుతు లెటర్స్ వ్రాసేవాడు.

ఇలా రోజులు చక చకా గడిచి పోతున్నాయి. ఆ రోజు వర్దిని దగ్గర నుండి లెటర్ వచ్చింది.

డియర్ ఫ్రెండ్—

నేనిక్కడ బాగున్నాను. నీ లెటర్ అందింది. ముఖ్య విషయం. ఇక్కడ నాకు కృష్ణశాస్త్రి అనే వ్యక్తితో పరిచయమయింది. అతను నన్ను వివాహము చేసుకుంటానంటున్నాడు. నా సంగతి పూర్తిగా అతనికి చెప్పేశాను. అన్నింటికి అతను అంగీకరించాడు అతను ఎం. ఎస్సీ. చదివి ఇక్కడ బాంక్‌లో జాబ్ చేస్తున్నాడు, నా పెళ్ళి విషయం మా అమ్మా నాన్నలను అడుగమని అతనికి చెప్పాను, కానీ నాకు నచ్చింది అతని మెంటాలిటీ, ఇది కూడా ఏమవుతుందో ఏమో? నేను త్వరలో వస్తాను, శెలవు,

ఇట్లు,
వర్దిని.

"నీ కోరిక తప్పక నెరవేరుతుంది వర్దిని! అలా నెరవేరాలని ఎల్లప్పుడు కోరుకుంటాను" తనలో తానుఅనుకుంటూ ఆ లెటర్‌ను కవర్లో ఉంచాడు వెన్ని.

తన ఫ్రెండ్‌కు మంచి ఫ్రెండుగా, ఇంకొక మంచి ఫ్రెండ్ సిస్టర్‌గా వర్దిని కథ అలా ముగించాడు రచయిత.

★

తన సంతానం బాల్య దశలో ఉన్నప్పుడు, వారి గురించి, వాళ్ళ భవిష్యత్తును ఉన్నత పదవుల్లో ఉంచాలని, మనసులో కోరుకుంటే,- తప్పకుండా వాళ్ళను ఉన్నత స్థాయికి తీసుకు రావాలి, వాళ్ళెంత దుర్మార్గులైనప్పటికినీ సరే! తన సంతానం ఉన్నత పదవిలో ఉండి గౌరవం పొందుతుంటే ఏ తల్లిదండ్రులకయినా సంతృప్తి కలగక మానదు. వారు చివరికి తల్లిదండ్రులకు తిండి పెట్టకున్నా సరే! కడుపు తీపి అలాంటిది.

ప్రముఖ నిర్మాత
శ్రీ యం. యస్. రెడ్డి
సమర్పించు వర్ణ చిత్రం
"అందగాడు"లో
అందాల హీరో కమలహాసన్,
శ్రీదేవి, సీమ.

